# పత్రికా ప్రకటన

తేది.30.07.2017.

## మోటారు బైక్‌లను దొంగిలించిన ఇద్దరు నిందితులు ఒక జువైనల్

### *సుమారు రూ.80 వేల విలువైన 4 మోటారు సైకిళ్ళు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో పుష్పాహోట్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా మోటారు బైక్‌పై త్రిపుల్ డ్రైవింగ్ చేసుకుంటూ వచ్చిన ముగ్గురు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ముగ్గురు వ్యక్తులు కలసి 2017 సం॥ మే నెల నుండి జులై నెల వరకు రాత్రి సమయాల్లో ఇంటి ముందు, వాణిజ్య సముదాయాలు వద్ద మరియు రోడ్డు ప్రక్కన పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలతో మరియు మోటారు బైక్ ఇంజన్ వైర్లను కలపడం ద్వారా దొంగతనాలు చేసినట్లు వెల్లడి కావడంతో వీరిని అదుపులోకి తీసుకుని, వేరు వేరు ప్రాంతాల్లో దాచి ఉంచిన సుమారు రూ.80 వేల విలువైన 4 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ సూర్యారావుపేటకు చెందిన రావూరి శ్రీకర్ చంద్ర (19), చాగంటిపాటి మణికుమార్ (19) మరియు భవానీపురానికి చెందిన 17 సం॥ల జువనైల్ ముగ్గురు చదువుకునే సమయంలో స్నేహితులయ్యారు. వీరిలో శ్రీకర్ చంద్ర బందర్‌రోడ్డులో ఎయిర్‌టెల్ కార్యాలయంలో ప్రమోటర్‌గా పని చేస్తుండగా, మణికుమార్ ఎలక్ట్రికల్ పనులు చేస్తాడు. అలాగే జువనైల్ ఇంటర్మీడియట్ వరకు చదివి మానేశాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడి వచ్చే ఆదాయం జల్సాలు చేసేందుకు సరిపోకపోవడంతో ముగ్గురు కలసి మోటారు బైక్‌లు దొంగిలించాలనుకున్నారు.

ఈ క్రమంలో ది.25.5.2017న సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి చెరుకుపల్లి వారి వీధిలో 1 మోటారు బైక్, 2.6.2017న గోపాలరెడ్డి రోడ్డులో 1 మోటారు బైక్, 15.7.2017న రైతుబజార్ వద్ద 1 మోటారు బైక్ మరియు ది.20.7.2017న చలసాని వెంకటకృష్ణయ్య వీధిలో 1 మోటారు బైక్ మొత్తం 4 మోటారు బైక్‌లను మారుతాళాలతో మరియు ఇంజన్ వైర్లను కలపడం ద్వారా చోరీ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులు పుష్పాహోటల్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో పోలీసులను చూపి మోటారు బైక్‌పై పారిపోయేందుకు ప్రయత్నించిన ముగ్గురు పట్టుకుని, వారి వద్ద నుండి సుమారు రూ.80 వేల విలువైన 4 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --